
తిరిగి వచ్చిన లైలా తనతో తీసుకొని వెళ్ళడానికి వీలుగా వంతెన చిత్తుచిత్రాన్ని గీయడం ప్రారంభించింది. ఆ చిత్తుచిత్రాన్ని గీసేటప్పుడు దీపపు స్తంభాలను సమాన దూరాలలో గీచింది. మొదటి, చివరి దీపాల మధ్య దూరం 5 సెం.మీ. వంతెన కంటే ఆమె గీసిన బొమ్మ



చాలా చిన్నగా ఉంది.

*చిత్రం 1.5 లైలా గీసిన వంతెన చిత్తు చిత్రం*

లైలా చిత్తుచిత్రంలోని ఒకటో స్తంభం నుంచి ఆరవ స్తంభం వరకు మొత్తం దూరాన్ని కొలవండి. ప్రతి రెండు దీప స్తంభాల మధ్య వాస్తవదూరం.......... మీటర్లు. చిత్తుచిత్రంలో రెండు దీప స్తంభాల మధ్య దూరం కేవలం......... సెం॥ మీ॥. చిత్తుచిత్రంలో మొత్తం దూరం...... సెం॥మీ॥ మాత్రమే. దీపస్తంభాలను దగ్గరగా గానీ దూరంగా గానీ గీయకుండా సమాన దూరాల్లో లైలా గీసిందని మీరు గమనించి ఉంటారు.

వంతెనపైనున్న దూరాలను, చిత్తుచిత్రంలో ఉన్న దూరాలను ఇలా రాద్దాం:

చిత్తుచిత్రంలో 5 సెం.మీ =


వంతెనపైన............... మీటర్లు

చిత్తుచిత్రంలో 1 సెం.మీ =

వంతనపైన............... మీటర్లు

దీనినే స్కేలు అని పిలుస్తారు. మనం స్కేలు ద్వారా వాస్తవ దూరాలను తగ్గించి మానచిత్రాలలో చూపడానికి ప్రయత్నిస్తాం.

మానచిత్రం ఏ స్కేలులో తయారు చేశారో దానిపైన రాసి ఉంటుంది. దీని ఆధారంగా మానచిత్రంలోని దూరాన్ని కొలచి భూమిపైన వాస్తవ దూరం కనుక్కొంటాం.




పైన ఇచ్చిన చిత్రంలో శ్రీకాకుళం–టెక్కలి మధ్య దూరాన్ని ఒక రేఖద్వారా చూపారు.

ఈ రెండు స్థలాల మధ్య దూరం 50 కి.మీ. ఈ రెండింటినీ కలుపుతూ చిత్రంలో గీసిన రేఖను కొలవండి.

శ్రీకాకుళం–టెక్కలి మధ్య వాస్తవ దూరం ........................................

పై చిత్రంలో శ్రీకాకుళం–టెక్కలి మధ్యదూరం ........................................

ఈ చిత్రానికి స్కేలును రూపొందించగలరా? చిత్రంలో ఒక సెం.మీ. ఉంటే వాస్తవంగా భూమి మీద ఎంత దూరం ఉంటుంది?

1 సెం.మీ = ................. కి.మీ.

మీ జిల్లా పటాన్ని పరిశీలించి స్కేలు ఎంత ఇచ్చారో గమనించండి. మీ గ్రామం/ పట్టణం నుంచి ఇతర గ్రామాలకు/ పట్టణాలకు మధ్య దూరాన్ని కొలిచి వాస్తవ దూరాలను కనుక్కోండి.

